ఆదివారం
18-08-2024
# ముందడుగు
దినపత్రిక
సంపుటి: 1, సంచిక: 428 పేజీలు: 4 | ₹6
EPAPER.MUNDADUGU.COM
SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..
Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## వైద్యుడిపై కాదు మానవత్వంపై దాడి

మిగతా 2లో



## మా దేశం వీడితే కొంత సొమ్ము ఇస్తాం

మిగతా 3లో



## 14 ఏళ్ల బాలికపై ఉపాధ్యాయుడి అత్యాచారం

మిగతా 3లో



## పోర్న్ చూడమని బాలికపై టీచర్ బలవంతం

మిగతా 4లో

# తెలంగాణలో పాక్షిక రుణమాఫీయే జరిగింది

### సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి ▪ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ముందడుగు తెలంగాణ:

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పాక్షికంగా చేశామని చెబితే ఒప్పుకొంటాం కానీ.. మొత్తం చేశామంటే అంగీకరించేది లేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ మొత్తం రూ.31 వేల కోట్లని కేబినెట్‌లో చెప్పారని తెలిపారు. కానీ రూ.14 వేల కోట్లు కోత పెట్టి మొత్తం చేశామంటున్నారని విమర్శించారు. పాక్షిక రుణమాఫీ చేసినందుకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 46 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు.



"రుణమాఫీ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రుణమాఫీ సంపూర్ణంగా అయిందో లేదో రైతన్నలనే నేరుగా అడుగుదాం. రేవంత్‌రెడ్డి చరిత్ర, నా చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని మాట తప్పింది ఎవరు? ప్రజల కోసం రాజీనామా చేసిన చరిత్ర నాది. రుణమాఫీ, 6 గ్యారంటీలు సంపూర్ణంగా చేస్తేనే రాజీనామా చేస్తానన్నాను. ఆరు గ్యారంటీల సంగతి ఏమో కానీ, రుణమాఫీ కూడా మొత్తం చేయలేదు. రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య ఎలా తగ్గింది. రైతులకు ఎగ్గొడితేనే లబ్ధిదారుల సంఖ్య తగ్గింది. సంపూర్ణంగా అమలు చేశామని రేవంత్‌రెడ్డి చెప్పగలరా? కాంగ్రెస్ రుణమాఫీ చేసింది 22 లక్షల మంది రైతులకే. 26 లక్షల మందికి అమలు కాలేదు. రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని అడిగితే నన్ను వ్యక్తిగతంగా దూషిస్తున్నారు. కేసీఆర్ హయాంలో జూన్, జులైలోనే రైతుబంధు డబ్బులు అందించాం. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఇప్పటికీ ఇవ్వలేదు. రేవంత్‌రెడ్డి రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి. రుణమాఫీకి అర్హులైన రైతులు ఎందరు? ఎంతమంది రైతులకు అందించారో చెప్పాలి. రైతుల ఖాతాల్లో ఎంత డబ్బు జమ చేశారు? ఇంకా ఎంత మంది ఖాతాల్లో డబ్బులు వేయాలో చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.`

# భద్రత చర్యలపై కమిటీ ఏర్పాటు చేస్తాం

### సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచన



ముందడుగు జాతీయం:

పశ్చిమబెంగాల్ కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలి అత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్త నిరసన చేపడుతున్న వైద్యులు తక్షణమే సమ్మె నిలిపివేయాలని కేంద్రం సూచించింది. వారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన చేసింది. దేశంలో సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేసింది. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా భారత వైద్య సంఘం (ఐఎంఏ) సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అత్యవసరం కాని వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ఆస్పత్రులలో ఓపీ సేవలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో కమిటీ ఏర్పాటు చేస్తామని వైద్యులకు కేంద్రం హామీ ఇచ్చింది. వైద్యవృత్తిలో ఉన్నవారి భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరింది.

# గంగానదిపై నిర్మిస్తున్న తీగల వంతెన కూలింది

### ఇప్పటికి ఇది కూలిపోవడం మూడోసారి

### బీహార్‌లో జరిగిన మరో సంఘటన

02



# పశ్చిమ బెంగాల్‌లో భారీ స్థాయిలో డాక్టర్ల బదిలీ

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

ముందడుగు పశ్చిమ బెంగాల్:

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జరిగిన జూనియర్ వైద్యురాలిపై అత్యాచార ఘటనను ఖండిస్తూ దేశ వ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ వివాదం దేశవ్యాప్తంగా ఆందోళనలు పెద్ద ఎత్తున కొనసాగుతుంటే మరోపక్క సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని అధికార తృణమూల్ కాంగ్రెస్ ( టీఎంసీ) ప్రభుత్వం మిగతా 2లో



ముందడుగు
ఆదివారం,
18-08-2024,
హైదరాబాద్

# పశ్చిమ బెంగాల్‌లో భారీ స్థాయిలో డాక్టర్ల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

భారీ స్థాయిలో డాక్టర్లను బదిలీ చేసింది. ఆ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలలు, ఆసుపత్రులలో పనిచేస్తున్న 42 మంది ప్రొఫెసర్లు, వైద్యులను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో పని చేస్తున్న డాక్టర్ సంగీతా పాల్, డాక్టర్ సుప్రియా దాస్ కూడా బదిలీ అయిన వారిలో ఉన్నారు. శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఒకవైపు నిరసనలు జరుగుతున్న తరుణంలో మమతా బెనర్జీ ప్రభుత్వం వైద్యులను బదిలీ చేయడంపై డాక్టర్ల సంఘాలు, ప్రతిపక్షాలు మండిపడ్డాయి. నిరసనకు మద్దతు ఇచ్చిన ఫ్యాకల్టీ సభ్యులను అన్యాయంగా బదిలీ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని యునైటెడ్ డాక్టర్స్ ఫ్రంట్ అసోసియేషన్ పేర్కొంది. తమ పోరాటంలో ఐక్యంగా, దృఢంగా నిలుస్తామని ట్వీట్ చేసింది. డాక్టర్ల బదిలీలు ఒక కుట్ర అని, సీనియర్ వైద్య నిపుణులను 'భయపెట్టే' ప్రయత్నమని బీజేపీ విమర్శించింది.

# గంగానదిపై నిర్మిస్తున్న తీగల వంతెన కూలింది



ముందడుగు బీహార్:

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కలల ప్రాజెక్టుగా చెప్పకునే గంగా నదిపై నిర్మిస్తున్న తీగల బ్రిడ్జిలోని ఒకవైపు భాగం కూలి నదిలో కొట్టుకుపోయింది. అయితే అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. గత తొమ్మిదేళ్లుగా నిర్మాణంలోనే ఉన్న ఈ వంతెన కూలడం ఇప్పటికి ఇది మూడోసారి కావడం గమనార్హం. నిర్మాణంలో ఉండగానే ఈ వంతెన పదేపదే కూలిపోతుండటంతో నిర్మాణ నాణ్యత, ప్రాజెక్టుపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సీఎం కలల ప్రాజెక్టు అయిన ఈ తీగల వంతెన వరుసగా కూలిపోతుండటంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం ఇప్పటికీ పూర్తికాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలయడం లేదంటూ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఇంతకీ ఈ వంతెన తమకు అందుబాటులోకి వస్తుందా..? అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోవైపు వంతెన కూలిన ఘటనపై ప్రాజెక్టు బాధ్యత వహించే నిర్మాణ సంస్థ ఎస్‌కే సింగ్లా కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎలాంటి వివరణా ఇవ్వలేదు.
బీహార్‌లోని ఖగారియా, భాగల్‌పూర్ జిల్లాలను కలుపుతూ గంగానదిపై ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. సీఎం నితీశ్ కుమార్ కలల ప్రాజెక్టు అయిన దీనిని 3.1 కిలోమీటర్ల పొడవున నాలుగు లేన్లతో రూ.1,710 కోట్లతో అగువాని సుల్తాన్‌గంజ్ పేరుతో నిర్మిస్తున్నారు. 2014లో దీని నిర్మాణానికి నితీశ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 2020 నాటికే ఈ వంతెన నిర్మాణం పూర్తికావాల్సి ఉండగా.. ఇప్పటికీ పూర్తికాలేదు.
మరోవైపు నిర్మాణంలో ఉండగానే ఇప్పటికే ఈ వంతెన రెండుసార్లు కూలిపోయింది.

# అమ్మాయిలు, అబ్బాయిలు యథేచ్ఛగా మాట్లాడుకోవడం వల్లే రేప్‌లు

## గతంలో మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు వైరల్



ముందడుగు పశ్చిమబెంగాల్:

పశ్చిమ బెంగాల్ కోల్‌కత్తాలో జరిగిన జూనియర్ వైద్యురాలిపై అత్యాచార ఘటన ఆ రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనలకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వంపైనా పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల వేళ అత్యాచారాలపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తాజాగా వైరల్‌గా మారాయి. అమ్మాయిలు, అబ్బాయిలు యథేచ్ఛగా మాట్లాడుకోవడం వల్లే రేప్ కేసులు పెరుగుతున్నాయంటూ నాడు ఆమె వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.


2012లో కోల్‌కతాలోని పార్క్ స్ట్రీట్ ప్రాంతంలో ఓ యువతి కదులుతున్న కారులో సామూహిక అత్యాచారానికి గురైంది. ఇది అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై నాడు దీదీ స్పందిస్తూ.. "ఈ కాలంలో అమ్మాయిలు, అబ్బాయిలు స్వేచ్ఛగా మాట్లాడుకోవడం పెరుగుతోంది. గతంలో అమ్మాయి, అబ్బాయి ఒకరినొకరు చేయి పట్టుకుని కన్పిస్తే వారిని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించేవారు. తల్లిదండ్రులు వారిని మందలించి సరిదిద్దేవారు. కానీ ఇప్పుడు అంతా ఓపెన్ అయిపోయింది. ఓపెన్ మార్కెట్ మాదిరిగా యువతకు అవకాశాలు ఉంటున్నాయి" అని వ్యాఖ్యానించారు. ఇది అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో దీదీ తర్వాత వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. తాజాగా కోల్‌కతా అత్యాచార ఘటన వేళ నాటి మమతా బెనర్జీ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి సీఎం హయాంలో న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నారా? అంటూ కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

# వైద్యుడిపై కాదు మానవత్వంపై దాడి

- సీజేఐ చంద్రచూడ్‌కు మూడు లేఖలు
- చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్లు

ముందడుగు జాతీయం:

మన దేశ ఆత్మపై అణచివేత అని, ఒక వైద్యుడిపైనే కాదు మానవత్వం దాడి జరిగిందని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌కు కోల్‌కతా ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసుకు సంబంధించి ఆర్మీ కాలేజీకి చెందిన వైద్యుడి పిటిషన్‌తో సహా మూడు లేఖ పిటిషన్లు సీజేఐకి పంపబడ్డాయి. ఈ భయంకరమైన ఘటనపై సీజేఐ స్వయంచాలకంగా స్పందించి, త్వరితగతిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్లలో పేర్కొన్నారు. ఇద్దరు పిటిషనర్లు సుప్రీంకోర్టు న్యాయవాదులు రోహిత్ పాండే, ఉజ్వల్ గౌర్ కాగా.. మూడో పిటిషనర్ పేరు డాక్టర్ మోనికా సింగ్. ఆమె సికింద్రాబాద్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ కాలేజీలో పని చేస్తున్నారు. రోహిత్ పాండే సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, ఉజ్వల్ గౌర్ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడిగా ఉన్నారు.



ముందడుగు
ఆదివారం,
18-08-2024,
హైదరాబాద్



# రీల్స్ సరదాతో యువకుడి ప్రాణం బలి

## మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో విషాద సంఘటన

ముందడుగు మహారాష్ట్ర:
సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి రీల్స్ సరదాతో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటన మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగింది. సెలవు రోజున స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ఓ యువకుడు.. ప్రమాదకర స్టంట్ చేసి మృత్యువును కోరితెచ్చుకున్నాడు. పొంగిపొర్లుతున్న డ్యామ్ గోడపైకి ఎక్కి ప్రమాదవశాత్తూ నీటిలో కొట్టుకుపోయాడు. నాగ్‌పూర్‌లోకి కాలామ్న ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల ఆకాశ్ చకోలే.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్నేహితులతో కలిసి స్థానిక పర్యటక ప్రాంతమైన మకర్‌ధోక్డా డ్యామ్‌కు వెళ్లాడు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షా ల కారణంగా ఈ డ్యామ్ నిండి అలుగుపారుతోంది. దీంతో టూరిస్టులను ఆకర్శిస్తోంది. దీన్ని చూసేందుకు వెళ్లిన ఆకాశ్.. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రమాదకర స్టంట్‌కు యత్నించాడు.

ఈ ముగ్గురు నీరు పారుతున్న డ్యామ్ గోడను ఎక్కేందుకు ప్రయత్నించారు. వీరిలో ఆకాశ్ ఒక్కడే డ్యామ్ పైకి చేరగలిగాడు. మిగతా ఇద్దరు అతడిని కిందకు తీసుకొచ్చేందుకు చేయందించగా.. బ్యాలెన్స్ కోల్పోయి ప్రమాదవశాత్తూ అతడు డ్యామ్‌లో పడిపోయాడు. అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొన్ని గంటల తర్వాత అతడి మృతదేహాన్ని గుర్తించారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# మా దేశం వీడితే కొంత సొమ్ము ఇస్తాం

## ఇతర దేశాల పౌరులకు కొత్త పథకం ■ స్వీడన్ ఇమిగ్రేషన్ మంత్రి వెల్లడి

ముందడుగు డెస్క్:
వేరే దేశాల్లో పుట్టి ప్రస్తుతం స్వీడన్‌లో నివాసం ఉంటున్న పౌరులకు ఆ ప్రభుత్వం కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. దీని ప్రకారం ఇతర దేశాల్లో జన్మించి అనంతరం స్వీడన్లో స్థిరపడిన పౌరులు దేశం వీడితే కొంత సొమ్మును బహుమతిగా ఇవ్వనుంది. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చులు సైతం ప్రభుత్వమే భరిస్తుంది. ఆ దేశ ఇమిగ్రేషన్ మంత్రి మరియా మాల్మెర్ స్టెనార్గర్డ్ ఈ మేరకు వెల్లడించారు.



స్వీడన్‌లో నివసిస్తున్న వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడితే 10వేల స్వీడన్ క్రౌన్స్.. అంటే భారత కరెన్సీ ప్రకారం రూ. 80 వేలు ఇస్తారు. ఇక, చిన్నారులకు అందులో సగం అందజేస్తారు. ఈ మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. వీటితో పాటు వారి ప్రయాణానికి కావలసిన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది. అయితే ఇప్పటి వరకు ఈ పథకాన్ని కేవలం వలసదారులకే వర్తింపజేసింది. ఇప్పటి నుంచి వేరే దేశాల్లో పుట్టిన స్వీడన్ పౌరులు(స్వీడన్ పాస్‌పోర్టు కలిగినవారు) దీన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇందుకు ఇచ్చే గ్రాంట్‌ని సైతం పెంచుతున్నట్లు పేర్కొంది.

### 20 ఏళ్లలో భారీగా పెరిగిన జనాభా..

ఇటువంటి విభిన్నమైన ప్రతిపాదనలు ఏర్పాటుకు ప్రధాన కారణం దేశ జనాభా పెరగడమే. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి స్వీడన్‌కు వలసలు వస్తుండడంతో గత 20 ఏళ్లలో జనాభా భారీగా పెరిగింది. 20లక్షలకు పైగా వలసదారులు ఉన్నారు. జనాభా నియంత్రణకు 2015లో వలసలపై ఆంక్షలు పెట్టినప్పటికీ అది పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో జనాభా నియంత్రణకు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టింది. 'వివిధ దేశాల నుంచి వలస వస్తున్న ప్రజలు స్వీడన్ వాతావరణంలో ఇమడలేకపోతున్నారు. అటువంటి వారికి ఇది గొప్ప అవకాశం' అని ఇమిగ్రేషన్ మంత్రి మాల్మెర్ పేర్కొన్నారు.

# 14 ఏళ్ల బాలికపై ఉపాధ్యాయుడి అత్యాచారం

## చికిత్సపొందుతూ మృతిచెందిన బాలిక

ముందడుగు ఉత్తరప్రదేశ్:
ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్రలో 14 ఏళ్ల బాలిక ఉపాధ్యాయుడిచే అత్యాచారానికి గురై మరణించింది. 14 ఏళ్ల బాధితురాలు, సోన్‌భద్ర జిల్లాలోని దుద్ది గ్రామంలోని నివాసి, వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్శిటీ ఆసుపత్రిలో 20 రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మరణించింది. నిందితుడు విశాంబర్ ఇంకా పరారీలో ఉన్నాడు. బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు పాఠశాలలో స్పోర్ట్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నాడని, గతేడాది డిసెంబర్ 30న ఓ స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు ఆమెను పిలిచాడని తెలిపారు. అనంతరం ఆమెను తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు.




అవమానానికి భయపడి బాధితురాలు ఏమీ చేయలేదని, ఘటన తర్వాత ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెను బంధువుల వద్దకు వెళ్లేందుకు ఛత్తీస్‌గఢ్‌కు పంపగా, అక్కడ ఆమెకు చికిత్స అందించినప్పటికీ ఆమె ఆరోగ్య పరిస్థితి అలాగే ఉంది. దీంతో బాధితురాలు మౌనం వీడి జరిగిన విషయాన్ని అత్తకు చెప్పగా.. ఆమె ఆస్పత్రిలో చేర్పించింది.పరువు పోతుందని భయపడి ఘటనపై అధికారులకు ఫిర్యాదు చేయలేదని కుటుంబీకులు తెలిపారు. అయితే బాధితురాలి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆమె తండ్రి జులై 10న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఉత్తరప్రదేశ్‌లోని బల్లియాకు చెందిన విశాంబర్‌పై కేసు నమోదు చేశారు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశారు.

# బిజెపిలో రేవంత్ చేరడం ఖాయం

## కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



ముందడుగు తెలంగాణ:
బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి తర్వాతి రాజకీయ మజిలీ బీజేపీయేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీజేపీలో ఆయన తనబ్బందతో చేరడం ఖాయమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అంటే ఎందుకు భయమో అసలు కారణాన్ని రేవంత్‌రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితుల వద్ద బయటపెట్టుకున్నారని కేటీఆర్ అన్నారు. తాను పుట్టింది బీజేపీలోనేనని.. చివరికి బీజేపీలోనే తన రాజకీయం ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్‌షాలకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. తాను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని.. అదే జెండా కప్పకొని చనిపోతానని మోదీతో చెప్పింది.. వాస్తవమా..? కాదా.. ? రేవంత్ చెప్పాలన్నారు. ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిందేనని కేటీఆర్ అన్నారు.

ముందడుగు
ఆదివారం,
18-08-2024,
హైదరాబాద్

## కరీంనగర్‌లో ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ 2024




ముందడుగు కరీంనగర్: తమ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ పరీక్ష అంతే ప్రారంభించి 15 అద్భుతమైన సంవత్సరాలు పూర్తి చేసుకోవటంను గుర్తుచేసుకుంటూ, టెస్ట్ ప్రిపరేటరీ సర్వీసెస్‌లో జాతీయ అగ్రగామి అయిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్ 2024 యొక్క తాజా ఎడిషన్‌ను కరీంనగర్ లో ప్రారంభించింది. కరీంనగర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో భరత్ కుమార్ ఎం(రీజనల్ సేల్స్ & గ్రోత్ హెడ్), అమిత్ కుమార్ (డిప్యూటీ డైరెక్టర్), ఇ రవి కిరణ్ (ఏరియా బిజినెస్ హెడ్), అంజన్ కుమార్ (అకడమిక్ డైరెక్టర్) & పెద్ది నిరంజన్ కుమార్ (బ్రాంచ్ హెడ్) పాల్గొన్నారు.

ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సీఈఓ మరియు ఎండి దీపక్ మెహ్రోత్రా మాట్లాడుతూ " విద్యార్థుల ఆకాంక్షలు, సామర్థ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడంలో అంతే కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు.




## బాలికపై టీచర్ బలవంతం


### తరగతి గదిలో అసభ్యకర ప్రవర్తన

ముందడుగు అస్సాం: విద్యార్థులకు తండ్రి స్థానంలో ఉండాల్సిన ఉపాధ్యాయుడు తరగతి గదిలో పోర్న్ చూడమని బాలికను బలవంతం చేశాడు. ఆ విద్యార్థిని అసభ్యకరంగా తాకాడు. ఆ బాలిక దీని గురించి తల్లికి చెప్పింది. ఆగ్రహించిన స్థానికులు ఆ టీచర్‌పై దాడికి ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయాడు. ఈ నేపథ్యంలో ఆ స్కూల్‌ను ధ్వంసం చేశారు. అస్సాంలోని కరీంగంజ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్టు 12న ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. తరగతి గదిలో అశ్లీల చిత్రాలు చూడమని ఆమెను బలవంతం చేశాడు. ఆమెను అనుచితంగా తాకాడు.

జరిగిన దాని గురించి తన కుటుంబానికి చెప్పేందుకు తొలుత ఆ బాలిక సంకోచించింది. చివరకు ఈ విషయాన్ని తల్లికి చెప్పింది. ఇది తెలుసుకున్న స్థానికులు ఆగ్రహంతో రగిలిపోయారు. ప్రభుత్వ స్కూల్ వద్దకు వెళ్లి ఆ టీచర్‌పై దాడికి యత్నించారు. అతడు తప్పించుకుని పారిపోవడంతో స్కూల్‌కు నిప్పపెట్టారు. మరోవైపు ఆ టీచర్‌పై పోక్సోతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న అతడ్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ స్కూల్ ఆస్తులకు స్థానికులు నష్టం కలిగించినందున వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు.

### ఆగష్టు 18 మరియు 19వ తేదీలలో

## స్పర్శదర్శనం



ముందడుగు శ్రీశైలం: శ్రావణమాసోత్సవాలలో భక్తుల రద్దీకారణంగా ఆగస్టు 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అనగా 5 రోజులపాటు శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని పూర్తిగా నిలుపుదల చేసి అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించాలని గతంలో నిర్ణయించడం జరిగింది. తదనుగుణంగా గత మూడు రోజులుగా ( 15.08.2024 నుండి 17.08.2024 వరకు) భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతోంది. కాగా భక్తుల కోరిక మేరకు రేపు (18.08.2024) మరియు మరుసటి రోజు (19.08.2024) శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని కూడా కల్పించాలని నిర్ణయించబడింది. ఈ రెండు రోజులు నిర్దిష్ట సమయాలలో నాలుగు విడతలుగా శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. మొదటి విడతలో ఉదయం గం. 6. 45 నుంచి గం. 8.30 వరకు, రెండవ విడతలో మధ్యాహ్నం గం.12.00ల నుంచి మధ్యాహ్నం గం.1.30 వరకు, మూడవ విడతలో రాత్రి గం.8.00 నుంచి గం.9.00ల వరకు, తిరిగి చివరి విడతగా రాత్రి గం.10.00ల నుంచి గం.11,30ల వరకు భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే భక్తులు స్వామివార్ల స్పర్శదర్శనం టొకెన్లు కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే పొందవలసి ఉంటుంది. ఈ స్పర్శదర్శనం టికెట్లను లభ్యతను బట్టి గంట ముందు వరకు కూడా పొందవచ్చు. దేవస్థానం అధికారిక వెబ్ సైట్ www. srisailadevasthanam.org ద్వారా ఈ టికెట్లను పొందవలసి ఉంటుంది.

## ప్రభాస్ చారిత్రక చిత్రం



'కల్కి 2898 ఏడీ' చిత్రంతో అపూర్వ విజయాన్ని సొంతం చేసుకున్నారు అగ్ర హీరో ప్రభాస్. అదే ఉత్సాహంతో ఆయన వరుస సినిమాలను పట్టాలెక్కిస్తున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం శనివారం హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది.మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇమాన్వి కథానాయికగా పరిచయమవుతున్నది. 1940 నేపథ్యంలో నడిచే ఈ కథలో ప్రభాస్ వారియర్ పాత్రలో కనిపిస్తారని చెబుతున్నారు. సీనియర్ నటులు మిథున్ చక్రవర్తి, జయప్రద కీలక పాత్రల్లో నటించనున్నారు.భారీ వ్యయంతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సుధీప్ ఛటర్జీ, సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్: రామకృష్ణ-మోనిక, వీఎఫ్ఎక్స్: కమల్ కన్నన్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.

ముందడుగు
ఆదివారం, 18-08-2024, హైదరాబాద్




## ధగధగలాడుతున్న బంగారు నిధి

పవన్‌కల్యాణ్ 'హరిహరవీరమల్లు' సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 14 నుంచి మొదలైన విషయం తెలిసిందే. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఏ.దయాకరరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఎం.రత్నం సమర్పకుడు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన యుద్ధ సన్నివేశాలను దర్శకుడు జ్యోతికృష్ణ తెరకెక్కిస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ సినిమాలో కథానాయికగా నటిస్తున్న నిధి అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమాలోని ఆమె పాత్రకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో నిధి బంగారు చీరలో, ఒంటినిండా నగలతో మెరిసిపోతూ కనిపిస్తున్నది. పేదలకోసం రాజులను కొల్లగొట్టే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, అనుపమ్‌ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, కళ: తోట తరణి, నిర్మాణం: మెగా సూర్య మూవీస్.




## ప్రజల దృష్టిని మళ్లించేందుకే
# సీఎం ప్రయత్నం

**అధికారం ఉన్న దోషులను శిక్షించట్లేదు ▪ మమతా బెనర్జీపై నిర్భయ తల్లి ఆగ్రహం**

ముందడుగు పశ్చిమబెంగాల్:

బాధితురాలికి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ కోల్‌కతాలో వైద్యులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. వీరితో పాటు ఇటీవల సీఎం మమతా కూడా ర్యాలీలో పాల్గొన్నారు. దీనిపై నిర్భయ తల్లి మండిపడ్డారు. "ఒక అమ్మాయికి అన్యాయం జరిగింది. ఆమెకు న్యాయం చేసేందుకు.. దోషులపై చర్యలు తీసుకోవడానికి తన అధికారాన్ని ఉపయోగించవచ్చు. కానీ, సీఎం మమతా బెనర్జీ అలా చేయలేదు. అందుకు బదులు నిరసనలో పాల్గొన్నారు. అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రయత్నిస్తున్నారు" అని ఆశాదేవి ఆరోపించారు. రాష్ట్ర అధినేత స్థానంలో ఉన్న ఆమె ఈ ఘటనకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ, పరిస్థితి ఎదుర్కోవడంలో విఫలమైనందుకు సీఎం పదవికి రాజీనామా చేయాలి. కోల్‌కతా మెడికల్ కళాశాలలో అమ్మాయిలకు రక్షణ లేదు. వారి పట్ల కొందరు రాక్షసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. దేశంలో మహిళకు భద్రత ఏ స్థాయిలో ఉందో ఈ ఘటన ద్వారా అవగతం అవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని తీవ్రంగా పరిగణించాలి. జూనియర్ వైద్యురాలికి ఈ పరిస్థితి కల్పించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించేంత వరకు ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉంటాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ వైద్య కళాశాల ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై సామూహిక హత్యాచారం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది. హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా కొన్ని రోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. ఇటీవల జరిగిన నిరసనకు దీదీ నాయకత్వం వహించారు. దీనిపై నిర్భయ తల్లి ఈ వ్యాఖ్యలు చేశారు.

## న్యాయం చేయకుండా రోడ్డు ఎక్కడమా

పశ్చిమ బెంగాల్ కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం దేశంలో సంచలనాలు రేపుతుంది. న్యాయం చేయగలిగిన హోదాలో ఉంటూ, చేతిలో పోలీస్ మరియు అధికారం ఉన్నా బెంగాల్ సీఎం మమత బెనర్జీ స్వయంగా తాను మహిళ అయి ఉండి కూడా తన రాష్ట్రంలో జూనియర్ డాక్టర్ పైన జరిగిన అత్యాచారంపై సిబిఐ త్వరగా తేల్చాలి అని రోడ్డెక్కి ర్యాలీ చేయడం అత్యంత దురదృష్టకర మరియు సిగ్గుపడాల్సిన అంశం. ఆడవాళ్లపై జరుగుతున్న అత్యాచారాల మీద కఠిన శిక్షలు విధించే అధికారం చట్టం తీసుకు రాగలిగినంత మెజారిటీ ఉండి కూడా అసెంబ్లీలో చట్టం చేయకుండా, ఇలా రోడ్ ఎక్కడం, రాజకీయ సానుభూతి కోసం బిజెపిని విమర్శించడం కోసం తప్ప మరి దేనికి కాదు. ముందు అసెంబ్లీలో చట్టాలు కఠిన తరం చేసి సాటి మహిళలకు న్యాయం చెయ్యాలి.



- మారియా అంతోని. హైదరాబాద్